www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 241 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 20 బుధవారం,నవంబర్,2025 | పేజీలు : 4+4 | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 241 | Rangareddy | Editor : Yela.Purushotham | 20 Thursday,November,2025 | Pages : 4 +4 | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 19 నగర నిజం కొత్తూరు మండలం సిద్ధపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్యానాయక్, తాత గోణ్య నాయక్ అనారోగ్య కారణంతో మరణించిన,మరియు కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబెర్ నరేందర్ తల్లి రాదబాయ్ ఇటీవల కాలంలో మరణించిన కారణంగా నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తు వారి అకాల మరణాల పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో పాటు మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,భూపాల్ రెడ్డి,అజయ్ నాయక్,మరియు బీఆర్ఎస్ నాయకులు,గూని మహేష్, సిద్ధపూర్ నరేందర్,తదితరులు పరామర్శించారు.

## చలో జర్నలిస్టుల రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం జర్నలిస్టులను పట్టించుకోకపోతే ఉద్యమమే

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఖాజాపాషా (కేపీ)

### జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం







షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 19 నగర నిజం తెలంగాణ కోసం ఓవైపు అక్షర పోరాటం చేశాం.. మరోవైపు ఉద్యమంలో పాలుపంచుకున్నాం.. తెలంగాణ వచ్చింది.. ప్రభుత్వాలు మారాయి.. కానీ జర్నలిస్టుల మా రాత మాత్రం మారలేదు.. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా జర్నలిస్టుల బతుకులు తెల్లారుతున్నాయి.. ఇంకా ఎంతకాలం వేడుక చూస్తారు.. అంటూ షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపీ) ప్రభుత్వం పైనా, అధికారుల పైనా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు అక్రిడియేషన్ కార్డులు, విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. షాద్ నగర్ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా కార్యదర్శి లక్కాకుల రమేష్ కుమార్, ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని డివిజన్ జర్నలిస్టులు పెద్ద ఎత్తున విజయవంతం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్ సైదులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో జర్నలిస్ట్ కేపీ మాట్లాడుతూ రెండేళ్లు దాటిన ఇప్పటిదాకా జర్నలిస్టులకు కొత్త అక్రిడియేషన్ కార్డులు ఇవ్వకుండా స్టిక్కర్లతో కాలక్షేపం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. దీనివల్ల జర్నలిస్టు వృత్తి నుంచి తొలగించబడిన వ్యక్తులు కార్డులు ఉపయోగించుకుంటుండగా, కొత్త జర్నలిస్టులకు ఇప్పటివరకు కార్డులు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు, డి పి ఆర్ ఓ తదితరులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉప ఎన్నికలు వస్తే హడావిడిగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు.. కానీ ఇన్నేళ్లుగా అక్రిడియేషన్ కార్డులు ఇచ్చే విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాలల్లో ఫీజు రాయితీ విషయంలోనూ డీఈవో లేఖలు ఇచ్చిన ప్రైవేటు విద్యాసంస్థలు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నేళ్లుగా రంగంలో ఉంటూ నాయకులకు సేవ చేస్తూ జర్నలిస్టులు సాధించింది ఏమీలేదని అన్నారు. జర్నలిస్టులకు ఫ్లాట్లు ఇస్తామన్న ఆశలు కూడా నీరుగారిపోయాయని పేర్కొన్నారు. మనము సమాజంలో అందరి బాగోగులను పట్టించుకుంటాం.. కానీ మన బాగోగులు ఎవరూ పట్టించుకోరు.. ఇక్కడ కూడా మన సమస్యలు మనమే చెప్పుకోవాలి.. మనమే రాసుకోవాలి.. అంతే తప్ప మనకు ఎవరు మద్దతుగా రారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వెంటనే కొత్త అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

### బీఆర్ఎస్.. కాంగ్రెస్ దొందు దొందే

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విషయంలో గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని జర్నలిస్టు కేపీ అన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండేళ్లకు దగ్గర పడుతున్న ఇప్పటివరకు జర్నలిస్టుల సమస్య ల గురించి ప్రస్తావన లేదని అన్నారు. జర్నలిస్టుల విషయంలో రెండు ప్రభుత్వాలు దొందు దొందే అన్నట్టు వ్యవహరించడం దారుణం అన్నారు. గతంలో జర్నలిస్టుల మహాసభకు ముఖ్య అతిథిగా వచ్చిన మంత్రి శ్రీధర్ బాబు ఎన్నో చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇప్పటిదాకా ఒక్కటి కూడా అమలులోకి రాలేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచేసి జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా ఎమ్మెల్యేలు కూడా జర్నలిస్టుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చూసేవాళ్ళు జర్నలిస్టుల గురించి గొప్పగా చెప్పుకుంటారని, కానీ వాస్తవంలోకి వస్తే పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా జర్నలిస్టుల పరిస్థితి ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ముందుకు తీసుకు వెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జర్నలిస్టు రాజేశ్వరి, షాద్ నగర్ జర్నలిస్టులు లక్కకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, ఆంజనేయులు గౌడ్, సాయినాథ్ రెడ్డి, నరేష్, రాకేష్, మన్సూర్ అలీ ఖాన్, సలీం, కృష్ణ, వారణాసి జగన్, షకీల్, అశోక్, ఖాజా సోహెల్, శ్రీకాంత్, శ్రీనివాస్, భైరమోని మహేష్, అదేవిధంగా జిల్లాలోని ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్, చేవెళ్ల, షాద్ నగర్, తదితర నియోజకవర్గాల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.




# నగరనిజం
# జిల్లా అనుబంధం

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పరామర్శ



షాద్ నగర్, నవంబర్ 19 ( నగరనిజం ) : కొత్తూరు మండలం సిద్ధాపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్యానాయక్ తాత గోన్యా నాయక్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోన్యా నాయక్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం పాపిరెడ్డిగూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు నరేందర్ తల్లి రాదాభాయి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇరువురి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఎమ్మెల్సీ వెంట మాజీ సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, అజయ్ నాయక్, మహేష్, నరేందర్, తదితరులున్నారు.

## తెలంగాణ ఉద్యమ రచయిత అందె శ్రీకి ప్రముఖుల ఘన నివాళి







హైదరాబాద్, నవంబర్ 19 (నగర నిజం): తెలంగాణ ఉద్యమానికి స్వరాన్నిచ్చిన మహాకవి, విప్లవ రచయిత అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య ప్రపంచాన్ని శోకసంద్రంలోకి నెట్టింది. “జయ జయ హే తెలంగాణ జననీ జయకేతనం” అనే తెలంగాణ స్ఫూర్తి గీతంతో ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన ఆయన, ఉద్యమ సమయంలో ప్రజల్లో జోష్ నింపిన అనేక విప్లవ గీతాలకు రూపకర్త. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో “మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు” అనే పాట క్యాసెట్‌ను విడుదల చేశారు. రిలీజ్ కార్యక్రమంలో దర్శకుడు ఆర్. నారాయణ మూర్తి, విప్లవ రచయిత జయరాజు, పాటల రచయిత మిట్టపల్లి సురేందర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ నంబూరి విజయశ్రీ చౌదరి, సామాజికవేత్త వీణా రెడ్డి పాల్గొన్నారు. ప్రముఖులు అందె శ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము ఆధ్వరంలో 25వ రోజు నిత్యాఅన్నదానం

## అన్నదాత ప్రభులు ,పడిపూజ,

## లక్ష్మి నారాయణ ,వై. నాగిరెడ్డి కుటుంబ సభ్యులు

మన్సూరాబాద్ ,నవంబర్ 19, (నగరనిజం) : మన్సూరాబాద్, సహారా రోడ్ లోని శ్రీ మహా గణపతి,సుబ్రహ్మణ్య, లలితా కామేశ్వర స్వామి, శ్రీ దాసాంజనేయ, నవగ్రహ సహిత శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము, ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజము సౌజన్యంతో నిత్యా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వీరి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలు ఆధ్వర్యంలో సుమారుగా 500 మంది అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... నిత్యాన్నదానం కి సహకరించిన అన్నదాత ప్రభులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కమిటీ సభ్యులు కోరారు.

# లయన్ రాంరెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, ఆమనగల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం




కల్వకుర్తి: నగర నిజం నవంబర్ 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహబూబ్ నగర్ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి మరియు ఆమనగల్ వారి సౌజన్యంతో బుధవారం నాడు నిర్వహించిన కంటి శుక్లాలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని రామ్ రెడ్డి ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్ చేయించి పేదవారికి కంటిచూపు సమస్య నుండి తమ వంతుగా లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుండి సేవలు అందించిందని ముమ్మందు లయన్స్ క్లబ్ ద్వారా మరెన్నో వైద్య శిబిరాలను నిర్వహించి పేదవారికి వైద్యాన్ని చేరువ చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుర్లపల్లి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల గోపాల్, జిల్లా ఆప్తామిక్ ఆఫీసర్స్ బావండ్ల వెంకటేష్, వీరమల్లా వెంకటస్వామి, లయన్ క్లబ్ సభ్యులు కిషన్,మేకల శ్రీనివాసులు,దారమోని గణేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నదిపితే కటిన చర్యలు

**అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్నఆటోలపై చర్యలు**

**చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. జగన్ రెడ్డి**





హైదరాబద్ నవంబర్ 19 (నగరనిజం న్యూస్)స్కూల్ బస్‌లు, ఆటో డ్రైవర్లను మరియు ఇతర ప్రయాణికులను ప్రయాణ భద్రత నిబంధనల అనుసరణపై చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. జగన్ రెడ్డి ఆద్వర్యం లో అవగాహన కార్యక్రం నిర్వహించారు. ముఖ్యంగా వాహన నిర్ధారణ, అధిక లోడ్ వేసి ప్రయాణించే సమస్యలు, సరైన చోట్ల కూర్చోవడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి విషయాలపై నిబంధనలను వారికి వివరించారు. లాలపేట్ ప్రాంతంలో మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం మరియు అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటోలను ప్రత్యేకంగా పరిశీలించే ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. పిల్లలు మరియు ప్రజల భద్రతకు భంగం కలిగించే ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈసందర్భంగా జగన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రత్యేక చర్యలు స్కూల్‌కు వెళ్లే పిల్లల రక్షణ కోసమే కాకుండా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ సమాజంలో రోడ్డు నియమాలను బలోపేతం చేయడంలో తమ నిబద్ధతను చెప్పడానికి చేపట్టాయని తెలిపారు.ప్రజలందరూ ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, మీ ప్రాంతంలో ట్రాఫిక్ సజావుగా, సురక్షితంగా సాగేందుకు సహాయపడాలని విజ్ఞప్తి చేసారు.ఈకార్యక్రమం లో చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సి. శ్రీధర్ మరియు చిల్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి, లాలపేట్ ప్రాంతంలో మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం మరియు అధిక సంఖ్యలో స్కూల్ పిల్లలను తీసుకెళ్తున్న ఆటోలను ప్రత్యేకంగా పరిశీలించే ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు.




# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత రాజకీయ ముసలం?



హైదరాబాద్ నవంబర్ 19 (నగరనిజం న్యూస్ )రంగా రెడ్డి జిల్లాలో ఇంతకాలం ఎవ్వరికి వారే యమున తీరు గా ఉన్నా నాయకులు ఇప్పుడు ఐక్యరాగం ఆలపిస్తున్నారు. రంగా రెడ్డి జిల్లాకు సంబంధం లేని సీసాల రాజి రెడ్డి నీ, జిల్లా అధ్యక్షుడిగా ఖరారు చేస్తారనే ప్రచార నేపథ్యములో జిల్లా నాయకులు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల మీద భగ్గు మంటున్నారు. ఇప్పటికీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షా పదవి కోసం, వేణు గోపాల్, దేపా భాస్కర్ రెడ్డి, కొత్త కురమ శివ కుమార్, బొక్క చెన్న రెడ్డి, బడంగ్ పేట్ మున్సిల్ నగర పాలక మాజీ మేయర్ చిరి గింత పారిజాత రెడ్డి వంటి స్థానికులు పోటీలు పడుతుంటే జిల్లాకు సంబంధం లేని రాజి రెడ్డి నీ ఏలా సిపార్స్ చేస్తారని జిల్లా అధ్యక్షులు, పి సిసి ప్రసిడెంట్ ను నిలతీస్తున్నారు. ఈ మేరకు జిల్లా నాయకులు రాజి రెడ్డి నియామమకాని విభేదిస్తూ సంతకాలతో కూడిన పిర్యాదు పత్రాన్ని అధిష్టాననికి పంపినట్లు తెలుస్తుంది. రాజిరెడ్డి అభ్యర్థిత్వాని ఏఐసీసీ లోని కీలక సభ్యుడు వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని రాజి రెడ్డి నియామమా కాని తాత్కాలింగా వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఇంతకు ఎవ్వరు రాజి రెడ్డి... జనగాం జిల్లాకు చెందిన రాజి రెడ్డి గతములో ఎల్ బి నగర్ నియోజక వర్గం కొత్త పేట డివిజన్ నుండి గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ కు పోటీ చేసి ఘోరంగా ఓడిపోయారు. కానీసం అప్పటినుండి ఐనా జిల్లా నాయకులతో సంభందాలు లేవ్వు. ఓటర్ ఐడి, ఆధార్ వంటివి జనగాం నియోజక వర్గములో వున్నావి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనగాం అసెంబ్లీ టికెట్ ప్రయత్నం చేసిన వ్యక్తి రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎలా నియమామకం చేస్తారాని అధిష్టాన్ని ప్రశ్నిస్తున్నారు.

# బి.సి రిజర్వేషన్లు పెంచాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదు

**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బి.సి.లను మోసం దగా చేసింది**

**హస్తనాపురం చౌరస్తా నుంచి ఎల్బీనగర్ వరకు బి.సి.ల భారి ప్రదర్శన**



హైదరాబాద్ నవంబర్ 19 (నగరనిజం )స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని 2 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఊరించి – ఊరించి చివరకు పాత జీవో ప్రకారం 22 శాతం అమలు చేస్తామని మొన్న క్యాబినెట్ లో నిర్ణయించడం అన్యాయం. ఈ నిర్ణయం ఉపసంహరించుకొని 42 శాతం అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ వేలాదిమంది విద్యార్థులు నేడు గ్రేటర్ హైదరాబాద్ హస్తనాపురం చౌరస్తా నుంచి ఎల్బీనగర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పగిళ్ల సతీష్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్ నాయకత్వం వహించారు. బి.సి ఐక్య వేదిక అధ్యక్షులు అనంతయ్య, రాష్ట్ర బి.సి సంఘం అధ్యక్షులు రాజేందర్ సమన్వయము చేశారు.ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందని విమర్శించారు. 42శాతం అమలుకు, బీసీలకు చట్టబద్ధంగా ఇచ్చేందుకు మొదటి నుంచి ప్రభుత్వం చిత్తశుద్ధి కృషి చేయలేదు. రిజర్వేషన్ల కేసు హైకోర్టులో నడుస్తుండగా తీర్పు రాకముందే ఎన్నికలు జరగవలసిన అవసరం ఏముందని ప్రశ్నించారు. సర్పంచ్ కాలపరిమితి ముగిసిన 2 సంవత్సరాలు గడిచిన ఈ రిజర్వేషన్ల సమస్య కోర్టులో తేలలేదు. ఇంకో నెల – రెండు నెలలో తీర్పు వస్తుంది. అప్పటివరకు ఎన్నికలు ఆపడానికి అభ్యంతరం ఏముందని ప్రశ్నించారు.ప్రభుత్వానికి ఈ రిజర్వేషన్లు చట్టబద్ధం చేయడానికి సమస్య పరిష్కారానికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ ఏ ప్రయత్నం చేయడం లేదు. అఖిల పక్షం సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమంత్రి కలవడానికి ప్రయత్నం చేయడం లేదు. ఎందుకు ఈ చర్యలు తీసుకోలేదు. అలాగే పార్లమెంటులో లోక్ సభ లో కాంగ్రెస్ నాయకత్వం వహించే ఇండియా కూటమికి 240 మంది ఎంపీలు ఉన్నారు. ఒకనాడు కూడా ఈ కూటమి సభ్యులు బీసీ రిజర్వేషన్ల సమస్యపై పార్లమెంట్ లో ప్రశ్నించలేదు. వాకేట్ చేయలేదు. ఇతర అంశాలపై నెలల తరబడి పార్లమెంటు బహిష్కరించారు. కాంగ్రెస్ ఎంపీలు బీసీల రిజర్వేషన్ల గురించి ఎందుకు నోరెత్తడం లేదు. ఇదే నా వీరి చిత్తశుద్ధి అన్నారు.నిన్న జరిగిన క్యాబినేట్ లో మొదటగా గ్రామా పంచాయితీ ఎన్నికలు జరుపుతాం అని ప్రకటించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు పార్టీపరంగా ఉండవు. పార్టీ పరంగా 42 శాతం ఇస్తామని చెప్పడం ఎంతవరకు కూడా సమంజసం కాదు. ఇది పచ్చి మోసం %–% దగా యున్నారు. మార్చి లోపు ఎన్నికలు పూర్తి చేయకపోతే 3వేల కోట్లు వృథా అవుతాయని ముఖ్యమంత్రి అంటున్నారు. 3 వేల కోట్ల బడ్జెటు కంటే బి.సి రిజర్వేషన్ ముఖ్యం. ఎందుకంటే 3వేల కోట్లను సర్దిచేయడం సులువే కాని 2 కోట్ల మంది బి.సి సమాజం ఎదురుచూస్తున్నా రిజర్వేషన్లను పెంచక పోవడం అన్యాయం కాదాయన్నారు. మర్చి లోగా బడ్జెటు ఆగిపోతాయి అన్నారు. మార్చికి ఇంకా 4 నెలలు సమయం యున్నది. హై కోర్టు లో ఉన్న కేసు నెలలోపు పూర్తి అవుతుంది. ఇంతలో అఖిల రాజకీయ పక్షాలతో ప్రధానమంత్రితో చర్చలు జరిపి సమస్య పరిష్కారం చేయవచ్చు. అలాగే హై కోర్టులో కేసు గెలిచే అవకాశం యుంది. రాజ్యంగాబద్దంగా, చట్ట బద్దంగా కేసు బలంగా యుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది దాని ప్రకారం అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే జనాభా లెక్కలు ఉన్నవి. అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాతం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. దీనిలో న్యాయపరమైన అడ్డంకులు తొలిగిపోయాయి. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున కోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారు. భారీ ఎత్తున్న జరిగిన ఈ ప్రదర్శనకు పోలీస్ బందోబస్తు భారీగా చేసారు.ఈ ప్రదర్శనలో పగిళ్ళ సతీష్, నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, రాజ్ కుమార్, అజయ్, అంజి గౌడ్, శివ యాదవ్, అఖిల్, ప్రేం, ప్రవీణ్, వంశీ, అరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సోదరులు బీజేపీలో చేరిక ద్వారా పార్టీకి మరింత శక్తి : రాంచందర్ రావు



**హైదరాబాద్ నవంబర్ 19 (నగరనిజం ),బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, మైనారిటీ మోర్చా అధ్యక్షుడు . జగమోహన్ నాయకత్వంలో, మైనారిటీ సోదరులు బీజేపీ లో చేరారు. ఈ చేరిక ద్వారా పార్టీకి మరింత శక్తి లభిస్తుందని విశ్వసిస్తున్నట్లు రాంచందర్ రావు పేర్కొన్నారు. వారి మద్దతుతో, పార్టీలో నూతన జోష్, ఉత్సాహం తీసుకువస్తుందన్న ఆశ బావాన్ని వ్యక్తం చేసారు..పార్టీలో చేరిన ప్రతి సభ్యుడిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు.**

# గజ్వేల్‌లో ఘనంగా స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్ ,19,(నగర నిజం): భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు అని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆదేశాల మేరకు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు మహిళ భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ గరీభి హటావో అనే నినాదంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి, ప్రజా రంజక పరిపాలన అందించిన స్వర్ణయ ఇందిరాగాంధీ అడుగుజాడల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లకు లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకు సిలిండర్,రేషన్ షాప్ లో సన్న బియ్యం, ఇస్తూ రైతులకు సన్న వడ్లకు బోనస్ అందజేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట్ల లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గజ్వేల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతిన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాడి పల్లి శ్రీనివాస్, నక్క రేగొండ, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, నాచారం టెంపుల్ డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్, జాఫర్ ఖాన్,ఈదుగాని శివులు, అజీమ్, అరుణ్ కుమార్, శ్రావణ్, దయ్యాల యాదగిరి, సాజిద్, అజార్, హసన్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజ్ఞాపూర్16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద నరేష్ యాదవ్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , నవంబర్ ,19,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 16వ వార్డు కు చెందిన నర్సి అశోక్ ఆరోగ్య పరిస్థితి బాగాలేక మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజ్ఞాపూర్16వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంద నరేష్ యాదవ్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈదుగాని శివులు, షీర్ల కృష్ణ యాదవ్, భూమని ప్రశాంత్, డాకని బిక్షపతి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషిచేసిన వీరవనిత**

**ఇందిరాగాంధీ ఆశయ సాధనకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది**

**దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్**

**జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్**



అక్బర్ పేట భూంపల్లి మండలం , నవంబర్ ,19,(నగర నిజం): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న,ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ దేశంలో హరిత విప్లవం, పేదరిక నిర్మూలనకై కృషి చేసిన దీరవనితని కొనియాడారు. ఇందిరా గాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారాని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం లక్ష్యంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గుండా శంకర్, పోతారం అనసూయ ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శి కోణపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఆత్మ కమిటీ డైరెక్టర్లు గాజుల రమేష్, కర్ణంపల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, భూంపల్లి భీం రావు, మారి దుబ్బరాజం, చిట్టాపురం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్చర్ల నియోజకవర్గానికి మరింత అభివృద్ధికి కృషి చేయాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల : నగర నిజం నవంబర్ 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన పళ్ళు అభివృద్ధి విషయాలపై మరియు బిల్లులపై బుధవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి. ఉదండాపూర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన ఫైలును రాబోయే కేబినెట్ మీటింగ్ లో పెట్టి ఆమోదించాలని సీఎంను కోరిన అనిరుధ్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన తర్వాత కొంత మంది ఇంటి నిర్మాణానికి పునాదులు వేసుకోగా అవి ఇందిరమ్మ యాప్ లో అప్ లోడ్ కాకపోవడం వల్ల వారికి బిల్లులు ఆగిపోయాయని, ఈ సమస్యను ఎదుర్కొంటున్న వారి వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపడం జరిగిందని, ఇందిరమ్మ యాప్ లో ఉన్న సాంకేతిక సమస్యలు తొలగించి ఆ బిల్లులను సత్వరమే క్లియర్ చేయాలని.రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో తన తాత దేశ్ ముఖ్ పేరిట ఉన్న భూమిని రైతుల పేరిట మార్చడానికి ఇప్పటికే జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపారని, వాటిపై వెంటనే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని అక్కడే ఉన్న రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి ని కోరిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.ఈ విషయంగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి

## హాస్టల్ నుండి పారిపోయిన విద్యార్థులు చాకచక్యంగా పట్టుకున్న తాండూర్ పోలీసులు తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగింత తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 19 నగర నిజం :తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుండి పారిపోయిన ఇద్దరు విద్యార్థులను తాండూర్ టౌన్ పోలీస్ అధికారులు గంటల వ్యవధిలో పట్టుకున్నారు.వారిని సురక్షితంగా వెనక్కి తీసుకురావడంలో తాండూర్ పోలీసులు వేగవంతంగా స్పందించారు. ఈ వివరాలను తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు.సమాచారం ప్రకారం, పెద్దేముల్ గురుకుల పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బుధవారం ఉదయం హాస్టల్ నుండి పారిపోయారు. విషయం తెలుసుకున్న తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తక్షణమే రంగంలోకి దిగి టీం ను ఏర్పాటు చేయడం జరిగింది. డీఎస్పీ ఎన్. యాదయ్య పర్యవేక్షణలో పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు, ఇతర సాంకేతిక ఆధారాలను సేకరించారు. సమన్వయంతో కూడిన గాలింపు చర్యల ఫలితంగా, పారిపోయిన విద్యార్థులను ఇదే రోజు సాయంత్రంలోపు పట్టుకోవడం జరిగింది.విద్యార్థులను సురక్షితంగా తల్లిదండ్రులకు మరియు పాఠశాల యాజమాన్యానికి అప్పగించినట్లు డీఎస్పీ ఎన్. యాదయ్య తెలిపారు. ఈ విషయంలో పోలీసులు వేగవంతంగా స్పందించి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంపై తాండూర్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, తాండూర్ పోలీస్ అధికారులను డీఎస్పీ అభినందించడం జరిగింది.

# చచచ మూడు సంవత్సరాలుగా రెవెన్యూ చుట్టూ ప్రదక్షిణలు

**తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో రైతు కుటుంబం ఆందోళన**



తూప్రాన్, 19 నవంబర్, (నగర నిజం) :మెదక్ జిల్లా తూప్రాన్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట మూడు గంటలపాటు మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారం గ్రామానికి చెందిన మహిళా రైతు దోమల లక్ష్మీ కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు.సర్వే నంబర్ 317లోని మొత్తం 39 గుంటల భూభాగంలో తమ పూర్వీకుల వాటా అయిన 19.5 గుంటలపై నకిలీ ఓఆర్సీ ధృవీకరణ పత్రం సిద్ధం చేసి భూమిని హస్తగతం చేసుకున్నారని, ఈ అన్యాయంపై మూడు సంవత్సరాలుగా ఆర్డీవో కార్యాలయానికి ఎన్నిసార్లు వచ్చినా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని బాధిత కుటుంబం వేదన వ్యక్తం చేసింది.తమ ఫిర్యాదులను హెచ్ఆర్సీ, లోకాయుక్త, ఎస్సీ-ఎస్టీ కమిషన్, సీసీఎల్ఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయం వంటి అనేక ప్రభుత్వ విభాగాలకు పలుమార్లు సమర్పించినా ఎక్కడా చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు.కార్యాలయం ముందుకు చేరిన పెద్దలు, మహిళలు విలపిస్తూ నిరసన కొనసాగించారు. రెవెన్యూ శాఖలో కొంతమంది ఉన్నతాధికారులు, తహశీల్దార్, సిబ్బంది కాసులకుకక్కుర్తి పడి తమలాంటి పేద దళిత రైతులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారని వారు ఆరోపించారు.
“పేదలమని, దళితులమని చిన్నచూపు చూస్తూ ఫైలు కదలడం లేదు. కార్యాలయాలు చుట్టూ తిరిగి అలసిపోయాం” అని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆర్డీవో జయచంద్ర రెడ్డి హామీ**

తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి స్పందిస్తూ ‌ ఎ సర్వే నంబర్ 317కు సంబంధించిన వివాదాన్ని పూర్తిగా పరిశీలించి, భూబాధితులకు త్వరలోనే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి 197వ జయంతి



నవంబర్ 19,(నగరనిజం ప్రతినిధి)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ నారాయణ పేట్ జిల్లా మరికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ రాణి లక్ష్మీబాయి 197వ జయంతిని శ్రీ భారతి హై స్కూల్ హాస్టల్ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ మాట్లాడుతూ 1857 స్వతంత్ర సమరంలో ఆమె పోషించిన పాత్ర బ్రిటిష్ అణచివేతకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన త్యాగం నేటి యువతకు స్ఫూర్తి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మరికల్ నగర ఉపాధ్యక్షులు సురీటీ.బన్నీ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి మహిళలందరూ కూడా దేశ చరిత్ర గురించి దేశభక్తి గురించి తెలుసుకోవాలి అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది,వసంత్,రాకేష్,ప్రశాంత్, చినరాయుడు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మర్యాదపూర్వకంగా కేటీఆర్‌ని కలిసిన గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు



గద్వాల జిల్లా: నగర నిజం నవంబర్ 19(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)హైదరాబాద్ లోని నందినగర్ మాజీ మంత్రివర్యులు,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తన నివాసంలో బుధవారం నాడు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలపై మరియు పలు అంశాలపై చర్చించి, బి ఆర్ ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి





కల్వకుర్తి: నగర నిజం నవంబర్ 19 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు) కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ప్రధాని ఇందిరా గాంధి జయంతి సందర్భంగా బుధవారం నాడు కడ్తాల పట్టణంలో పూలమాల వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. తదుపరి మైసిగండి కి చెందిన రమావత్ లక్ష్మి వృద్ధాప్యంతో చనిపోయిన విషయం తెలిసి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి ఆయన నివాసంలో లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ సహాయనిధి చెక్కులను మరియు. ఎల్ ఓ సి చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిర మహిళ శక్తి పథకంలో చీరల పంపిణీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య






వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 19 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళల కోసం చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సంబంధిత అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య ఆదేశించారు. బుధవారం నాడు కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ ఇందిరా మహిళా శక్తి లో భాగంగా మహిళ స్వయం సహాయక బృందాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లపై ఎంపీడీవోలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరుతో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తూ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులందరూ సమన్వయంతో సమర్ధవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రేపటి నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాబట్టి ఏపీఎంలు, సీసీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నేడు గురువారం వరకు లోగా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పంపిణీ కార్యక్రమానికి స్వయం సహాయక బృందాల సభ్యుల జాబితా సిద్ధం చేసుకోవడమే కాకుండా, షెడ్యూల్ తయారు చేసుకుని శుక్రవారం నుంచి పంపిణీ కార్యక్రమం ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి ముందస్తుగా సంబంధిత స్థానిక ప్రజాప్రతినిధులు వచ్చే విధంగా వారికి ఆహ్వానం తెలియజేయాలన్నారు. చీరల పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల నుంచి ఆధార్ కార్డు తో పాటు ఫోటో క్యాప్చర్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఇంకా పలు మండలాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సర్వే ఇంకా పూర్తి కాలేదని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మున్సిపాలిటీలు మండల కేంద్రాల్లో గ్రౌండింగ్ చాలా నెమ్మదిగా సాగుతుందని వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎంపీడీవోలకు ఆదేశించారు. ఇక 2024 25 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో ఉపాధి హామీ కింద మంజూరైన అంగన్వాడి, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, అదనపు డి ఆర్ డి ఓ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సారానికి కాంగ్రేస్ ప్రభుత్వం తోడ్పాటు

## లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి ప్రొసిడింగ్ అందజేత



నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 19:పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు పథకంతో తోడ్పాటు అందిస్తోందని తాండూర్ మున్సిపల్ పరిధిలో ని 13వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 13వ వార్డు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. బుధవారం రోజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తమ వార్డులోని లబ్దిదారులకు మంజూరైన ప్రొసిడింగ్ సర్టిఫికెట్స్ లను మున్సిపల్ వార్డు ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి సమక్షంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేయూతను అందిస్తోందని అన్నారు.అర్హులైన లబ్దిదారులు ఇంటి నిర్మాణం చేపట్టి ఇందిరమ్మ చేయూతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి , ఇదేరమ్మ కమిటీ సభ్యులు నీరటి రామలింగం, మహమూద్, రవీందర్ రెడ్డి, మక్సుద్ తదితరులు ఉన్నారు.

# బూటకపు ఎన్‌కౌంటర్లను ఆపాలి

**అరెస్టు చేసిన మావోయిస్టులను కోర్టుల్లో హాజరుపర్చాలి**

**ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలి:జాన్ వెస్లీ**

**సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి**



కొల్లాపూర్ నవంబర్ 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ఆంధ్రప్రదేశ్ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుపల్లి ఏజెన్సీలో నిన్న మావోయిస్టు అగ్రనాయకులు హిడ్మాతో, పాటు ఆయన భార్య, అలాగే ఆర్గురు ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టు పోలీసులు ప్రకటించారు. బుధవారం కూడా అదే ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్ జరిగిందని, ఏడ్గురు మావోయిస్టు నాయకులు చనిపోయారని, అందులో అగ్ర నాయకులు దేవ్‌జీ, ఆజాద్ కూడా ఉన్నారనేటటువంటి వార్తలొస్తున్నాయి. ఈ ఎన్‌కౌంటర్లన్నీ మావోయిస్టులను అరెస్ట్ చేసి, నిర్బంధించి, బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ బూటకపు ఎన్‌కౌంటర్లను సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నది. మావోయిస్టులు కాల్పులు విరమించి చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని పలుమార్లు ప్రకటించినప్పటికీ, వాళ్ళతో చర్చలు జరపకుండా మావోయిస్టులను ఏరివేసే కార్యక్రమానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకుంటున్నది. సానుభూతిపరులను, అమాయక గిరిజనులను కూడా అరెస్టులు చేసి వేధింపులకు, చిత్రహింసలకు గురి చేస్తున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. అదే విధంగా విజయవాడ, తదితర ప్రాంతాల్లో 50 మందికి పైగా మావోయిస్టులను అరెస్టు చేసారని, ఇంకా కొంతమందిని నిర్బంధించారనే వార్తలు వస్తున్నాయి. అరెస్టు చేసినవాళ్ళందరినీ కూడా వెంటనే కోర్టు ముందు హాజరు పరచాలని సీపీఎం డిమాండ్ చేస్తున్నది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి ఈ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సీపీఎం కోరుతున్నది.

# పోగొట్టుకున్న సెల్లఫోన్లు బాధితులకు అందజేత సబ్ ఇన్స్పెక్టర్ శైలజ




నగర నిజం తాండూర్/ కోట్ పల్లి నవంబర్ 19:వికారాబాద్ జిల్లా కోట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న రెండు సెల్ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించినట్లు ఎస్సై శైలజ తెలిపారు.పిర్యాదుదారులకు వివరాల్లోకి వెళ్తే 2025 అక్టోబర్ నెలలో బర్వాడ్ గ్రామానికి చెందిన రాచీ రెడ్డి తన సెల్ ఫోన్ వివో పోయిందని కోట్పల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగినది. అదేవిధంగా ఎన్నారామ్ గ్రామానికి చెందిన చాపల అనిల్ కుమార్ తన సెల్ ఫోన్ వివో పోయిందని అక్టోబర్ నెలలో పిర్యాదు చేయగా కోట్పల్లి ఎస్సై సిఇఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా తగు విచారణ జరిపి పోగొట్టు కున్న సెల్ ఫోన్లను ట్రేస్ చేసి పిర్యాదుదారులకు అందజేయడం జరిగింది.

# మాత శిశు ఆరోగ్య కేంద్రం లో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి అదేశించారు.



మెదక్ బ్యూరో: నగర నిజం: సిద్దిపేట 18 నవంబర్ 2025మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మాత్యులు జీ. వివేక్ వెంకట స్వామి ఆకస్మికంగా సందర్శించి డాక్టర్ లు అందిస్తున్న సేవలను పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ.....ఈ మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నెలకు 300 నుండి 400 వరకు ప్రసవాలు జరుగుతున్నట్టు ప్రసవాలలో సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ పేషంట్లతో అన్యోన్యంగా డాక్టర్లు మెలగాలని తెలిపారు. ఈ హాస్పిటల్ వాతావరణం బాగుంది కాబట్టి పేషెంట్స్ కు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి హాస్పిటల్ కు కావలసిన మౌలిక వసతులు, సౌకర్యాలు, వైద్య పరికరాలు అందిస్తామని వైద్యం విషయం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే డాక్టర్ ల విధి అని మీ విధులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎంఎల్ సి యాదవ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ చంద్రకళ, డి సి ఎచ్ ఓ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ తనిఖీ



మెదక్ బ్యూరో :సంగారెడ్డి, నవంబర్ 17, 2025జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు సంగారెడ్డిలోని గ్రేస్ వృద్ధాశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా వృద్ధుల పట్ల గౌరవం, శ్రద్ధ అవసరం అని ఆమె పేర్కొన్నారు. వృద్ధులను చిన్నచూపు చూడకుండా, వారి బాగోగులు చూసుకోవడంతో పాటు వృద్ధాశ్రమం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. న్యాయ పరమైన అంశాల్లో వృద్ధులకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉందని, అవసరమైన వారు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య, వృద్ధాశ్రమ సిబ్బంది, వృద్ధులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర జరిగిన బస్సు ప్రమాద బాధితులకు ప్రభుత్వ పరిహారం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**









నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 19::రంగారెడ్డి జిల్లా చేవేళ్ల మండలం మీర్జాగూడ దగ్గర జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ప్రమాదంలో మృతులతో పాటు గాయపడిన క్షతగాత్రులకు కూడా తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు.ఈనెల 3 సోమవారం రోజున చేవేళ్ల మండలం మీర్జాగూడ దగ్గర జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయాలపాలు అయ్యారు.మృతి చెందిన వారిలో 13 మంది తాండూరు నియోజకవర్గానికి చెందిన వారు ఉన్నారు. మృతులకు ప్రభుత్వం నుంచి రూ. 5లక్షలు, ఆర్టీసీ సంస్థ నుంచి రూ. 2లక్షలు మొత్తం రూ. 7లక్షల చొప్పున పరిహారం అందించిన సంగతి తెలిసిందే. అయితే ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు పరిహారం మంజూరు కాలేదు. తాజాగా ప్రభుత్వం బాధితులకు ఒక్కొక్కరి చొప్పున రూ. 2లక్షల పరిహారంను మంజూరు చేసింది.బుధవారం తాండూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌తో కలిసి హాజరై వారి చేతుల మీదుగా క్షతగాత్రులకు, కుటుంబ సభ్యులకు పరిహారం చెక్కులను అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 2లక్షల చొప్పున 10 మంది క్షతగాత్రులకు రూ. 20లక్షల పరిహారంను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అభివృద్ధి కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలి

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**






నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 19::వికారాబాద్ జిల్లా తాండూరు ఎంపీడీవో కార్యాలయంలో తాండూర్ మండల స్థాయి అధికారులతో "రివ్యూ మీటింగ్" ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నిర్వహించారు.ఈ సమావేశంలోని అంశాలు..డిసెంబర్ 1 నుండి 9 వరకు జరిగే ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా అన్ని గ్రామాలలో పర్యటిస్తా...!అప్పటి వరకు గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి. విద్యుత్ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలి.గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాలో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు సూచించారు.అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని, అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది.వన మహోత్సవం కింద గ్రామాల్లో నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.అధిక వర్షపాతం వలన పంటలు పాడై రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, కావున పత్తి రైతులకు పత్తి అమ్మే సమయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద ఈ సంవత్సరం అన్ని గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాల పహారీలు, కిచెన్ షెడ్లు, టాయిలెట్లు, అంగన్వాడీ భవనాలు, గోదాములు మంజూరు చేస్తామని, అందుకుగాను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులకు సూచించారు..క్షేత్రస్థాయిలో పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలని హౌసింగ్ ఏఈ, మరియు పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి.దోమల నివారణకు పాగింగ్ చేయాలి ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించరాదు.ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తాండూరు మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి నారాయణ్ ఇంటర్నేషనల్ గురుకుల్ స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవం పాల్గొన్నమంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,

### శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి










నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 19:మొయినాబాద్ మండల్ హిమాయత్ నగర్ లోని శ్రీ స్వామి నారాయణ్ ఇంటర్నేషనల్ గురుకుల్ స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి క్రీడల ప్రారంభోత్సవం పాల్గొన్న లిమంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.ఈ సందర్భంగా పట్నం మహేందర్ రెడ్డికి శాలువా కప్పి మెమంటో అందించిన శ్రీ స్వామి నారాయణ్ ఇంటర్నేషనల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుఖ్ స్వామీజీ.ఈసందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ లో ఇలాంటి గురుకుల పాఠశాల ఉండటం క్రమశిక్షణ గల ఉపాధ్యాయులు కలిగి ఉండటం సంతోషం అన్నారు.జిల్లా స్థాయిలో మొత్తం 14000 వేల మంది క్రీడాకారులు పాల్గొనడం, అదేవిదంగా శ్రీ స్వామి నారాయణ్ గురుకుల నుండి 5000 మంది విద్యార్థులు పాల్గొనడం చాలా సంతోషం అన్నారు ఇట్టి కార్యక్రమం లో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# 1,20,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది బండి రమేష్ చేతులమీదుగా అందచేత




**కూకట్పల్లి నవంబర్ 19,(నగర నిజం ప్రతినిధి) :కూకట్పల్లి నియోజకవర్గం లోని దిల్ కుష్ నగర్, బాలనగర్ డివిజన్ కి చెందిన డి, రమేష్ కొడుకు నాంచార్య దాసి 60,000/-రూపాయల చెక్కు ఈశ్వరమ్మ భూపతి భార్య భూపతి బాలకృష్ణయ్య 60,000/- రూపాయల చెక్కులు మంజూరైనది. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిదికి ధరకాస్తూ చేసుకోగ 1,20,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా బుధవారం రోజున కూకట్పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము వేణు, సప్పిడి భాస్కర్, అయాజ్ ,సుధాకర్, అలీ గోపాల్ చౌదరి ,శివా చౌదరి ,రంగారావు ,హరిప్రసాద్ యాదయ్య, రామకృష్ణ, పాల్గొన్నారు,ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.**

# ఘట్కేసర్‌లో అందె శ్రీ సంతాప సభలో నివాళులర్పించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్




హైదరాబాద్, నవంబర్ 19, (నగర నిజం) తెలంగాణ ఉద్యమ రచయిత, ప్రజాకవిగా గుర్తింపు పొందిన మహనీయుడు "అందె శ్రీ" స్మరణలో ఘట్కేసర్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ప్రజా ప్రతినిధులు, అభిమానులు, సాహిత్యరంగ కవులు, కళాకారులు పాల్గొని ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. సభలో మాట్లాడిన పలువురు ప్రముఖులు "అందె శ్రీ" జీవితం, సేవలను స్మరించుకున్నారు. పీడిత ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు "అందె శ్రీ" , చివరి వరకు అట్టడుగు వర్గాల కోసం పోరాడారని నినదించారు. "ఈటెల రాజేందర్" మాట్లాడుతూ...ఆయనతో పాతికేళ్ల పరిచయం ఉందని, పేద కుటుంబంలో పుట్టి చదువుకు దూరమైనా అసాధారణ మేధస్సుతో ప్రజాకవిగా ఎదిగిన వ్యక్తి అని తెలిపారు. పెదాలమీదనే పాట నిర్మించే అరుదైన ప్రతిభ "అందె శ్రీ" ది అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్త ఊపిరినిచ్చిన "జయ జయహే తెలంగాణ" పాట ఉద్యమ స్ఫూర్తికి మూలస్తంభం అయ్యిందని గుర్తుచేశారు. మానవతా విలువలను కదిలించిన "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" వంటి పాటలు సమాజంలో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కులాల వారీగా, వృత్తుల వారీగా ప్రజలు అనుభవిస్తున్న బాధలను నిజ జీవితంలా ప్రతిబింబించిన రచయితగా అందె శ్రీ ని అభివర్ణించారు. ఎంత పేరుప్రఖ్యాతులు వచ్చినా తన మూలాలు, సాదాసీదా జీవితం మరచిపోని వ్యక్తి, డబ్బు వెనుక పరుగులు పెట్టని మహనీయుడు అని వక్తలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారికీ పరిచయమైనా, ఆయన ఆ పరిచయాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎప్పుడూ ఉపయోగించుకోలేదని స్మరించారు. తన జీవితమంతా సమాజానికే అంకితం చేసిన రాజీపడని వ్యక్తిత్వం అందె శ్రీ దని సంతాప సభలో పాల్గొన్నవారు భావోద్వేగంగా పేర్కొన్నారు. సభ చివరిలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అభిమానులకు ధైర్యం, ఓర్పు నింపాలని ఆకాంక్షించారు. అందె శ్రీ లాంటి మహనీయులు భౌతికంగా దూరమైనా, ఆయన మాటలు పాటలు ఆలోచనలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటాయి.

# ఇందిరాగాంధీ ఆశయాల సాధనే లక్ష్యం - బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

**శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడ దొడ్డి వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నేతల ఘన నివాళి**

**ఇందిరమ్మకు నివాళి అర్పించిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ నేతలు గడ్డం శేఖర్ యాదవ్, సంజయ్ యాదవ్**





రాజేంద్రనగర్,నవంబర్ 19(నగరనిజం ప్రతినిధి):స్వర్గీయ భారతరత్న, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.దేశంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేసింది ఒక్క ఇందిరాగాంధీ ప్రభుత్వం మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. బుధవారం నాడు భారతరత్న మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడ వద్ద కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ తో పాటు శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ తదితర కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు..... దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్....దేశంలో గరీబీ హటావో అనే నినాదంతో అన్ని వర్గాల సంక్షేమం కోసం ఇందిరాగాంధీ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. కూడు, గూడు, నీడ అనే నినాదంతో దేశంలో కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎంతగానో కృషి చేశారని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రశంసించారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం.... ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. దేశంలోని యువతతో పాటు ప్రతి ఒక్కరు ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో దివంగత భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం యువత కంకణ బద్ధులు కావాలని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వర్రీ లలిత్ కుమార్, బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, నజీర్ బాయ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్, బంగారం కుమార్, మాజీ ఎంపిటిసి గౌతమి అశోక్, పార్టీ సీనియర్ నేతలు గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, బండి పెంటయ్య, అక్రమ్ ఖాన్, మల్లేష్ యాదవ్, బబ్లు, సిహెచ్ శేఖర్ యాదవ్, శ్రీధర్, రమేష్, జగదీష్ యాదవ్, మనీ, ఆదర్శ్, శ్రీనాథ్, అభిషేక్, సంపత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, విద్యుత్ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ కమ్యూనిటీ హాల్ విస్తరణకు నిధులు మంజూరు చేయాలని ఈటల రాజేందర్ కు వినతి



ఎల్బీనగర్, నవంబర్ 19 (నగర నిజం): బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 కాలనీ సంక్షేమ సంఘం భవనం మొదటి అంతస్తు నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు పై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను వినతి కోరారు. షామీర్పేట్‌లోని ఈటల రాజేందర్ కార్యాలయంలో, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఫేస్%–%1 కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కలిసి వినతి పత్రాన్ని ఎంపీకి అందజేశారు. వినతిని స్వీకరించిన ఈటల రాజేందర్ సానుకూలంగా స్పందిస్తూ, "కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం అవసరమైన నిధులు త్వరలోనే మంజూరయ్యేలా కృషి చేస్తాను," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వీరాస్వామి గౌడ్ పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో అందెశ్రీ సంతాప సభలో ఘన నివాళులు



ఘట్కేసర్, నవంబర్ 19, (నగర నిజం) తెలంగాణ ఉద్యమ రచయిత, ప్రజాకవిగా గుర్తింపు పొందిన మహనీయుడు అందెశ్రీ స్మరణలో ఘట్కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్ డిజిఆర్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సంతాప సభలో ప్రజా ప్రతినిధులు, అభిమానం గల సాహిత్యరంగం, స్థానిక బౌద్ధిక వర్గాలు పాల్గొని ఆయనకు హృదయపూర్వక నివాళులు అర్పించారు. సభలో మాట్లాడిన పలువురు ప్రముఖులు అందెశ్రీ జీవితం, సేవలను స్మరించుకున్నారు. పీడిత ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అందెశ్రీ, చివరి వరకు అట్టడుగు వర్గాల కోసం పోరాడారని నినదించారు. వక్తకు ఆయనతో పాతికేళ్ల పరిచయం ఉందని, పేద కుటుంబంలో పుట్టి చదువుకు దూరమైనా అసాధారణ మేధస్సుతో ప్రజాకవిగా ఎదిగిన వ్యక్తి అని తెలిపారు. పెదాలమీదనే పాట నిర్మించే అరుదైన ప్రతిభ అందెశ్రీ ది అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో కొత్త ఊపిరినిచ్చిన "జయ జయహే తెలంగాణ" పాట ఉద్యమ స్ఫూర్తికి మూలస్తంభం అయ్యిందని గుర్తుచేశారు. మానవతా విలువలను కదిలించిన "మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు" వంటి పాటలు సమాజంలో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కులాల వారీగా, వృత్తుల వారీగా ప్రజలు అనుభవిస్తున్న బాధలను నిజ జీవితంలా ప్రతిబింబించిన రచయితగా అందెశ్రీని అభివర్ణించారు. ఎంత పేరుప్రఖ్యాతులు వచ్చినా తన మూలాలు, సాదాసీదా జీవితం మరచిపోని వ్యక్తి, డబ్బు వెనుక పరుగులు పెట్టని మహనీయుడు అని వక్తలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు మాట్లాడే వారికీ పరిచయమైనా, ఆయన ఆ పరిచయాలను వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఎప్పుడూ ఉపయోగించుకోలేదని స్మరించారు. తన జీవితమంతా సమాజానికే అంకితం చేసిన రాజీపడని వ్యక్తిత్వం అందెశ్రీదని సంతాప సభలో పాల్గొన్నవారు భావోద్వేగంగా పేర్కొన్నారు. సభ చివరిలో ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అభిమానులకు ధైర్యం, ఓర్పు నింపాలని ఆకాంక్షించారు. అందె శ్రీ లాంటి మహనీయులు భౌతికంగా దూరమైనా, ఆయన మాటలు పాటలు ఆలోచనలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటాయి. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెలరాజేందర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నర్సింగ్ విద్యార్థి మృతి

ఘట్కేసర్ నవంబర్ 19 (నగర నిజం ప్రతినిధి)తేదీ 06.11. 2025 నాడు మధ్యాహ్నం అవుషాపూర్ లోని నర్సింగ్ కళాశాల నందు మూడో సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థిని మహబూబ్నగర్ కు చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి పెళ్లి చేసుకుంటానని చెప్పి పెళ్లి చేసుకోకుండా మోసం చేశాడు ని మనస్థాపం చెంది కాలేజీ బిల్డింగ్ పై నుండి దూకి చికిత్స పొందుతూ సాయంత్రం నిమ్స్ హాస్పిటల్ నందు చనిపోయినది కేసు దర్యాప్తు కొనసాగుతున్నాది..

# ఐసీఏఆర్-సీఆర్ఐడీఏలో పిఎం-కిసాన్ 21వ విడత ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం









హైదరాబాద్, 19 నవంబర్ 2025, (నగర నిజం) :హైదరాబాద్‌లోని ఐసీఎఆర్-సీఆర్ఐడీఏ కార్యాలయంలో పిఎం-కిసాన్ సన్మాన్ నిధి పథకం 21వ విడత విడుదల వెబ్‌కాస్ట్‌ను నిర్వహించారు. తమిళనాడు కోయంబత్తూరు నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని సంస్థ సిబ్బంది, ఐఎఆర్ఐ మెగా విశ్వవిద్యాలయం విద్యార్థులు, కెవికె బృందం, రైతులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఆన్‌లైన్ మార్గం ద్వారా కూడా పలువురు రైతులు పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభానికి ముందు క్రాప్ సైన్స్ (వృక్ష శాస్త్ర విభాగం) అధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాసరావు పిఎం-కిసాన్ పథకం చిన్న, సన్నకారు రైతుల జీవనోపాధికి అందించే ఆర్థిక బలంపై వివరించారు. పొడి భూముల వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో ఐసీఎఆర్-సీఆర్ఐడీఏ చేస్తున్న సేవలను ఆయన వివరించారు. పిఎం ధన్ ధాన్య కృషి యోజన పథకం లక్ష్యాలు అయిన పంట ఉత్పాదకత పెరుగుదల, పంట వైవిధ్యత ప్రోత్సాహం, నీటిపారుదల సదుపాయాలు, నిల్వ సదుపాయాల మెరుగుదలపై ఆయన విశదీకరించారు.ఆతర్వాత ఐసీఎఆర్-సీఆర్ఐడీఏ శాస్త్రవేత్తలు రబీ కాలం పంటల ప్రణాళిక, పల్స్ మిషన్, సహజ వ్యవసాయం అంశాలపై రైతులకు మార్గదర్శనం ఇచ్చారు. కెవికె సిబ్బంది పంట మరియు పశువుల ఉత్పత్తి సాంకేతికతలు, జీవ ఎరువుల ప్రాముఖ్యత, వ్యవసాయ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పించారు.కోయంబత్తూరు నుండి ప్రసారమైన ప్రధానమంత్రి ప్రసంగంలో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో ?18,000 కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (నేరుగా ఖాతాకు జమ) చేయడం అధికారికంగా ప్రకటించారు. రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పేర్కొన్నారు. సహజ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించాలని రైతులను కోరారు. వ్యవసాయ ఉత్పత్తులపై వస్తు సేవల పన్ను తగ్గించడం వల్ల రైతులకు లాభం కలుగుతుందని తెలిపారు.ఇప్పటివరకు 20 విడతలుగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ. 3.70 లక్షల కోట్లు పిఎం-కిసాన్ పథకం ద్వారా అందించబడ్డాయి. ఈ నిధులు వ్యవసాయ అవసరాల కోసం, పిల్లల విద్య, వైద్యం వంటి అవసరాల కోసం రైతులకు తోడ్పడ్డాయి.భారతీయ వ్యవసాయాన్ని ఆవిష్కరణ, చేరిక, పెట్టుబడుల ద్వారా బలోపేతం చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఈ వేదిక కీలకంగా నిలిచింది.కార్యక్రమం చివరలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె. రవి శంకర్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.





# నువ్వా నేనా అని సాగిన మ్యాచ్ లో సిల్వర్ మెడల్ గెల్చుకున్న మ్యాచ్ పాయింట్ క్రీడాకారులు













మణికొండ/ నగర నిజం: యోనెక్స్ సన్రైస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్11 బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ -2025 కడప లో జరుగుతున్న టోర్నీలో మ్యాచ్‌పాయింట్ అకాడమీ క్రీడాకారిణి లట్టాల శాన్వి, విశాఖ జిల్లా క్రీడాకారిణి ఎవిలిన్ ప్రియాంక్ జోడి అండర్ 11 డబుల్స్ విభాగంలో అద్భుతమైన ఆటతో ద్వితీయ స్థానం గెలుచుకున్నారు. క్వార్టర్ ఫైనల్స్ లో ప్రకాశం జిల్లా క్రీడాకారిణులు కేత లోహిత, హర్షిణి జోడి మీద 15/10 ,15/9 తో సెమి ఫైనల్ మ్యాచ్ లో కృష్ణా జిల్లా క్రీడాకారిణులు అద్విత, పూనమ్ రేతు జోడి మీద 15/08 ,15/07 స్కోర్ తో గెలిచి ఫైనల్స్ కి చేరుకున్నారు. ఫైనల్స్ లో చిత్తూరు జిల్లా క్రీడాకారిణులు అధ్యా, మధులిక జోడి మీద పోరాడి 15/11,15/17,15/9 స్కోర్ తో ఓటమి పాలయ్యారు. 50 నిమిషాల పాటు నువ్వా నేనా అని సాగిన మ్యాచ్ లో చివరకు మ్యాచ్ పాయింట్ జోడి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి పోటీలను చివరి వరకు ఆసక్తిగా తిలకించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ చైర్మన్, హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ అద్భుతమైన ఆటతో అలరించారని ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కోచ్ రాధా కృష్ణ, మ్యాచ్ పాయింట్ కోచింగ్ సిబ్బంది వినోద్, సిద్ధూ, శివ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మా భూములను కాపాడండి

వలిగొండ/ నవంబర్ 19 (నగరనిజం) కబ్జా కోరల్లో చిక్కుకున్న మా భూములను రక్షించాలని మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బోగారం మంజుల కిష్టయ్య, పిట్టల కృష్ణ, గొడుగు సుధాకర్ అధికారులను కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలోని 708 సర్వేనెంబర్ లో 9 ఎకరాల 13 గుంటల భూమి, అదేవిధంగా 693లో 20 ఎకరాలు, 699లో 1ఎకరం 33 గుంటల భూమిని గ్రామానికి చెందిన రాజకీయ నాయకుడు కబ్జా చేశారని, వీటిలోని కొంత భూమికి పట్టా ఉన్న తమ దగ్గర భూములను లాక్కొని కబ్జామీదికి రాకుండా అడ్డుకుంటున్నారని వారు వాపోయారు. తమ దగ్గర ఆక్రమించిన భూమిలో చేపల చెరువులను ఏర్పాటు చేశాడని వారన్నారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం అసైన్డ్ భూమిని కేటాయించి పట్టాదార్ పాస్ పుస్తకం అందించినా వ్యవసాయం చేసుకొని జీవించలేకపోతున్నామని, గతంలో ఎన్నో సార్లు ప్రభుత్వాధికారులకు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని వారన్నారు. సొంత భూమి పైకి వెళ్లి వ్యవసాయం చేసుకోవడానికి ఎన్నిసార్లు ప్రయత్నం చేసిన తమను బెదిరిస్తూ అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కు మా గోడు వెళ్ళబుచుకున్న నేటి వరకు న్యాయం జరగలేదని, దీనితో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వారు అన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే తమ భూములను కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ భూమిని కబ్జా నుండి విడిపించి భూమిలేని దళిత పేద రైతులకు అందించాలని వారి సందర్భంగా కోరారు. మరో బాధితురాలు చిట్టేడి సుమలత ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడుతూ అరూరు గ్రామ శివారు సర్వేనెంబర్ 708ఆ1లో 2 ఎకరాల భూమి తన పేరుపై పట్టా ఉన్న గ్రామానికి చెందిన పలుకుబడి గల చిట్టెడి జనార్ధన్ రెడ్డి, చిట్టెడి నరసింహారెడ్డి ఆక్రమించి తనను కబ్జాలోకి రాకుండా అడ్డుకుంటున్నారని, గ్రామంలోకి వస్తే అంతు చూస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు.

# ప్రజాకవి అందె శ్రీ దశదినకర్మలో నివాళులు సంస్కరణ సభలో పాల్గొన్న నాయకులు



లాలాపేట్, నవంబర్ 20, (నగర నిజం):లాలాపేట్ చౌరస్తాలో ప్రజాకవి అందె శ్రీ దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు నివాళి అర్పించారు. అనంతరం ఘట్కేసర్ ప్రాంతంలోని డిజిఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన అందెశ్రీ సంస్కరణ సభలో పాల్గొని ఆయన సాహిత్య సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను, తార్నాక డివిజన్ యువ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నా అనిరుద్, మాజీ సికింద్రాబాద్ యువ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఈ రవి, వినోబా నగర్ యువ అసోసియేషన్ నాయకులు బోట్ల నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందెశ్రీ దశదినకర్మలో నివాళులర్పించిన గీతా దయాకర్



ఘట్ కేసర్, 19 నవంబర్, (నగర నిజం) :ప్రజాకవి అందెశ్రీ దశదిన కార్యక్రమాల్లో భాగంగా గీతా దయాకర్ ఘట్ కేసర్ ప్రాంతంలోని డి జె ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన అందెశ్రీ సంస్మరణ సభలో పాల్గొని ఆయన సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ తెలుగు భాషపై చూపిన ప్రేమ, సాహిత్యంలో చేసిన కృషి గురించి ఆమె ప్రస్తావించారు.మంత్రి వాకటి శ్రీహరి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని అండెశ్రీకు నివాళులు అర్పించారు. సభలో పలువురు సాహితీ ప్రేమికులు, స్థానికులు పాల్గొన్నారు.

# తెలంగాణ నైపుణ్య అభివృద్ధి దిశలో తీసుకున్న చర్యలను ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్నాయి

## రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు




గచ్చిబౌలి, 19 నవంబర్, (నగర నిజం) :రాష్ట్ర యువతకు ఆధునిక సాంకేతికతలలో నైపుణ్యాలను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా మారుతున్నాయని రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ దిశలో యువ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పరచడం, ఐటీఐ పాలిటెక్నిక్ సంస్థలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మార్చడం, యువత నైపుణ్యాభివృద్ధికి రూ. 2100 కోట్ల కేటాయింపు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.బుధవారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో జరిగిన నాలుగో నైపుణ్య పట్టాభిషేక సభను దీపప్రజ్వలనతో మంత్రి ప్రారంభించారు. రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, స్వయంచలన సాంకేతికతతో పాటు సంప్రదాయ నైపుణ్య విభాగాలైన కర్పెంట్రీ, ప్లంబింగ్, విద్యుత్ పరికరాల శిక్షణలోను ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ఇందుకోసం ఐఐటి, ఐఎస్బీ నిపుణుల సలహాలు తీసుకుంటున్నామని, బ్యాంకింగ్, ఆర్థిక రంగం, పర్యాటక రంగాలలో ఉపాధి అవకాశాల సృష్టికి టాటా, టీసీఎస్ సంస్థల సహకారం పొందుతున్నామని పేర్కొన్నారు.ఒక ఆలోచనే ప్రపంచాన్ని మార్చగల సాంకేతికతగా మారే కాలం ఇది అని, కృత్రిమ మేధస్సు చాట్ జీపీటీ వంటి సాంకేతికతలను ఉపయోగించే వారు వాటి సృష్టి ప్రక్రియలోను పరిశోధన చేయాలని మంత్రి సూచించారు.కార్యక్రమంలో మాట్లాడిన మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ సమాజానికి అవసరమైన వస్తువులను తయారుచేసే సామర్థ్యమే నిజమైన నైపుణ్యమని చెప్పారు. విమర్శనాత్మక ఆలోచన, నాయకత్వ నైపుణ్యం, సమయ నిర్వహణ, విశ్లేషణాత్మక పరిశోధన, సృజనాత్మకత, నవోత్తేజాలు, బృందపని, కమ్యూనికేషన్ వంటి నైపుణ్యాలు లేకపోతే విద్యార్హతలకు విలువ ఉండదని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే విద్యను పరిమితం చేయడం సరికాదని, సమాజ సమస్యలను సృజనాత్మక ఆలోచనతో పరిష్కరించే శిక్షణ కళాశాలల్లో ఇవ్వాల్సి ఉందన్నారు.ఇఎస్సీఐ సంచాలకుడు డాక్టర్ జీ. రమేశ్వర్ రావు మాట్లాడుతూ పదమూడు ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన దాదాపు 960 మంది యువతకు విద్యుత్ వాహనాలు, సౌర సాంకేతికత, డేటా శాస్త్రాలపై శిక్షణ ఇవ్వబడిందని తెలిపారు. ఈ కార్యక్రమాలు నైపుణ్యాభివృద్ధి శాఖ, నైపుణ్య భారత్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతున్నాయని చెప్పారు. ఈ పట్టాలు అందుకున్న వెంటనే విద్యార్థులు యాంత్రిక ఇంజనీర్లు కంప్యూటర్ ఇంజనీర్లుగా రంగ ప్రవేశం చేస్తున్నట్టు పేర్కొన్నారు.కార్యక్రమంలో జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ రవికుమార్, ఎంజీఐటి ప్రిన్సిపాల్ చంద్రమోహన్ రెడ్డి సహా పలు కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. కృత్రిమ మేధస్సు డిజిటల్ సాంకేతికతలపై రెండు రోజులు నిర్వహించిన హ్యాకథాన్ విజేతలకు మంత్రి శ్రీధర్ బాబు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ పట్టాలు అందజేశారు.ఎఫ్‌డిపి విభాగాధిపతి పి. సాయి కిశోర్, ఇఎస్సీఐ సిబ్బంది లక్ష్మీకంతరావు, డాక్టర్ పి. రాజారావు తదితర విభాగాధిపతులు అనేక విద్యార్థులు పాల్గొన్నారు.




NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం